



# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న, మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 317 | జులై 15 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. మెండోరా ఆర్ఐపై కలెక్టర్ వేటు



ఇలా త్రిపాఠి
నిజామాబాద్ జిల్లా కలెక్టర్






- నిజామాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ ఇలా త్రిపాఠి కఠినంగా వ్యవహరిస్తున్నారు.
- ఇసుక అక్రమ రవాణాపై కలెక్టర్ ఇలా త్రిపాఠి కఠినంగా వ్యవహరిస్తున్నారు.
- ఈ క్రమంలో అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై వేటు వేస్తున్నారు.
- అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు
- అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు అధికార యంత్రాంగానికి కలెక్టర్ హెచ్చరిక

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా,మెండోరా ఆర్ఐ సస్పెన్షన్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుకను అక్రమంగా దారి మళ్లించాడనే ఫిర్యాదు మేరకు మెండోరా రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ఐ) సదానంద్‌ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తున్న విషయం విదితమే. 'మన ఇసుక వాహనం' బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే ఇసుక తరలింపునకు అనుమతులు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెండోరా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సదానంద్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట (మిగతా 2వ పేజీలో..)

## రాష్ట్ర విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయండి : సీఎం రేవంత్ రెడ్డి!


**మన దునియా,హైదరాబాద్:జులై 14**

తెలంగాణ విశాల ప్రయోజనాలే లక్ష్యం గా పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పార్లమెంటు సభ్యుల కు సూచించారు.నీటి పారుదల ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధిం చి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతుల సాధనపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ నెల 20 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఈరోజు ప్రజాభవన్ లో పవర్ పాయింట్ ప్రజెంటే షన్‌ను ఇచ్చారు. ఈ సమావేశంలో పలు వురు మంత్రులతో పాటు ఎంపీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...(మిగతా 2వ పేజీలో..)




## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్: 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!

- హర్మూజ్ జలసంధిలో కార్గోపై 20 శాతం సుంకం ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ట్రంప్
- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన



ఒక్కరోజు ముందే హర్మూజ్ భద్రతకు తాము డబ్బు (మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీబిజీ.. కేంద్రమంత్రులు గడ్కరీ, రామ్మోహన్‌తో కీలక భేటీలు

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 14**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా సమావేశమై రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై చర్చించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్, ఎంపీ రఘువీర్ రెడ్డి, రాష్ట్ర అధికారులు సమావేశమై రీజినల్ రింగ్ రోడ్డుతో పాటు తెలంగాణలోని పలు జాతీయ రహదారుల నిర్మాణాల గురించి మాట్లాడారు.

రీజినల్ రింగ్ రోడ్డుపై చర్చ..

ఈ సమావేశంలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి 95 శాతం భూసేకరణ (మిగతా 2వ పేజీలో..)




## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ: పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో (మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## రాష్ట్ర విశాల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయండి : సీఎం రేవంత్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

దేశ జనాభాలో 10 శాతం జనాభా ఆరు మహా నగరాల్లో హైదరాబాద్ ఉందని, ఈ నగరాలు 25 శాతం జీడీపీ కలిగి ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు కోసం కేంద్ర ఆర్థిక శాఖ అనుమతి అవసరమ ని, ఎంపీలు ఈ విష యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి ఐఐఎం మంజూరుకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్-× స్వాధీనం, మెట్రో ఫేజ్-×× విస్తర ణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో చర్చల సరళిని ఎంపీ లకు వివరించారు. ఈ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్ , కొండా విశ్వేశ్వర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ: పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వ్లాడిస్లావ్ టియోఫిల్ బార్టోస్జెస్కీ ప్రశంసించారు. 2022 చివరి నాటికి ఉక్రెయిన్‌పై అణుదాడికి రష్యా సిద్ధమవుతోందన్న ఆందోళనలు వ్యక్తమైన తరుణంలో, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలిగారని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో విశేష గౌరవం పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడు. భారత్‌కు రష్యాతో చారిత్రక, సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. అందుకే మోదీ మాటలను పుతిన్ అత్యంత శ్రద్ధతో వింటారు" అని పేర్కొన్నారు. రష్యాపై ప్రభావం చూపగలిగే అతికొద్ది మంది ప్రపంచ నేతల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు మోదీ కూడా ఒకరని బార్టోస్జెస్కీ వివరించారు. 2022 ద్వితీయార్థంలో ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చినప్పుడు, రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చన్న భయాందోళనలు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయి. అయితే అప్పట్లో పెను ప్రమాదం తప్పడం వెనుక మోదీ దౌత్యం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట్లో రష్యా నుంచి భారత్ రాయితీపై చమురు కొనుగోలు చేయడాన్ని పోలండ్ విమర్శించినప్పటికీ, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ఒకరి ఆర్థిక, వ్యూహాత్మక అవసరాలను మరొకరు గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో భారత్ మొదటి నుంచి తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అటు రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తూనే, ఇటు శాంతి స్థాపన కోసం పిలుపునిస్తోంది. ఈ క్రమంలో, ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్న నాటో సభ్యదేశం పోలండ్ నుంచి మోదీ పాత్రపై ఈ స్థాయిలో ప్రశంసలు రావడం అంతర్జాతీయంగా భారత్ దౌత్య ప్రాముఖ్యతను చాటుతోంది.

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్: 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!

(మొదటి పేజీ తరువాయి)

వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "మధ్యప్రాచ్య దేశాల నేతలతో జరిపిన ఫలవంతమైన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలను భారీ డీల్స్‌గా అభివర్ణించిన ఆయన, ఇవి ఇరుపక్షాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా అమెరికాలో మరిన్ని కర్మాగారాలు, తయారీ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, తద్వారా అధిక వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజానికి సోమవారం నాడే ట్రంప్ ఈ సుంకం విధింపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హర్మూజ్ జలసంధికి అమెరికా సంరక్షకుడిగా వ్యవహరిస్తుందని, ఈ కీలక మార్గంలో భద్రత కల్పించేందుకు అయ్యే వ్యయాన్ని తిరిగి రాబట్టేందుకే ఈ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నెలకొన్న నేపథ్యంలో, ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన ఈ జలసంధి భద్రత కోసం ఇటువంటి చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సుంకం ప్రతిపాదనపై గల్ఫ్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన విపణిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయా దేశాలు భావించాయి. మరోవైపు, ఈ జలసంధిపై అమెరికా ఆధిపత్యాన్ని సహించేది లేదని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తన నిర్ణయాన్ని సమీక్షించుకుని, సుంకం విధింపు కంటే ఆర్థిక దౌత్యానికే మొగ్గు చూపారు.

# ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి బిజీబిజీ.. కేంద్రమంత్రులు గడ్కరీ, రామ్మోహన్‌తో కీలక భేటీలు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయిందని సీఎం వివరించారు. ఉత్తర భాగం పనులు ప్రారంభించేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని నితిన్ గడ్కరీని కోరారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన కేంద్ర అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హైదరాబాద్ -- అమరావతి మధ్య 12వ వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలని కూడా సీఎం రేవంత్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు.

**కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సీఎం రేవంత్ సమావేశం..**

మరోవైపు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కూడా సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ రఘువీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలోని అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న విమానాశ్రయాల అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా అదిలాబాద్ విమానాశ్రయం, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన డిజైన్, మౌలిక వసతుల కల్పన, నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. ఈ ప్రాజెక్టులను వేగవంతం చేసి తెలంగాణలో ప్రాంతీయ విమాన సేవలను విస్తరించాలని సీఎం కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో రహదారులు, విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్ర సహకారం అందించే అంశంపై ఈ భేటీలు కీలకంగా మారాయి..

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఇసుక తరలింపునకు అనుమతులు పొంది, ఇసుక నిల్వలను దారి మళ్లిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది.

**విచారణ చేయించగా బయటపడ్డ అక్రమాలు..**

ఈ విషయమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సైతం అధికారులతో వాకబు చేయించగా, తమకు ఇసుక అందలేదని వెల్లడించారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, మెండోరా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సదానంద్‌ను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుకను అక్రమంగా దారి మళ్లించడంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని మైనింగ్ ఏడీని ఆదేశించారు. ఇసుక రవాణాలో అక్రమాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి రెండు చోట్ల ఓటు.. క్లారిటీ ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు రెండు నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో నమోదు

### ఇది సాధారణ తప్పిదమేనని స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం

### కొడంగల్‌లో ఓటును ఉంచి, అచ్చంపేటలో తొలగించాలని కుటుంబ సభ్యుల విజ్ఞప్తి

### ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా దీన్ని సరిదిద్దుతున్నామన్న అధికారులు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు రెండు వేర్వేరు నియోజకవర్గాల ఓటర్ల జాబితాలో ఉండటంపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇది ఓటర్ల జాబితాలో దొర్లిన సాధారణ సాంకేతిక లోపమేనని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా దీనిని సరిదిద్దుతున్నామని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక 'ఫ్యాక్ట్‌చెక్ తెలంగాణ' తన 'ఎక్స్' ఖాతాలో ప్రకటన విడుదల చేసింది. కొడంగల్, అచ్చంపేట (కొండారెడ్డిపల్లి) నియోజకవర్గాల ఓటర్ల జాబితాల్లో ముఖ్యమంత్రి పేరు (ఎపిక్ నెం: ూజూూ0274035) ఉన్నప్పటికీ, ఆయన రెండు చోట్ల ఓటు వేసే అవకాశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోనే ఓటును కొనసాగించాలని, కొండారెడ్డిపల్లి జాబితా నుంచి పేరును తొలగించాలని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇప్పటికే ఎన్నికల అధికారులకు విన్నవించారు. 2023 ఎన్నికల అఫిడవిట్‌లో వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని నివాసాన్నే ఆయన ధ్రువీకరించగా, అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లి ఆయన స్వగ్రామం. నివాసం లేదా వృత్తిరీత్యా ప్రాంతాలు మారినప్పుడు రికార్డులు సకాలంలో అప్‌డేట్ కాకపోవడం, పరిపాలనాపరమైన పరిమితుల వల్ల ఇటువంటి ద్వంద్వ నమోదులు జరుగుతుంటాయని అధికారులు వివరించారు. 'ఒక వ్యక్తి - ఒక ఓటు' అనే సూత్రాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసేందుకు ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో ఎలాంటి ఉద్దేశపూర్వక తప్పిదం లేదని, ఇది సాధారణంగా జరిగేదేనని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# కార్మికుల హక్కుల సాధనకై ఏఐటియుసి అండగా ఉంటుంది

**మన దునియా, జులై 14,మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొని సింగరేణిలో మెడికల్ బోర్డు ఈనెల 18,19 తేదీలలో ఏర్పాటు చేయడం జరిగినదనీ గతంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డు అవకతవకలు జరిగినయి అని విజిలెన్స్ ఎంక్వయిరీ చేపిస్తానని కార్మికులను గందరగోళానికి గురి చేస్తూ ప్రకటన చేయడాన్ని ఏఐటియూసి యూనియన్ గా తీవ్రంగా వ్యతిరేకిస్తూ మెడికల్ బోర్డు తక్షణమే ఏర్పాటు చేయాలని ఉద్యమాలు చేయడం వల్ల సమ్మె నోటీసులో పెట్టడం వల్ల యాజమాన్యం ప్రభుత్వం దిగివచ్చి. ఈ మెడికల్ బోర్డు పెట్టడం జరిగినది ఈనెల జరిగే మెడికల్ బోర్డులో పారదర్శకంగా గతంలో కొన్ని జబ్బులను జోడించినూటికి 40 శాతం 50 శాతం అన్ఫిట్ (ఇన్వాలిడేషన్) చేసేవారుఅదే పద్ధతిలో చేయాలని ఏఐటీయూసీ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నాం..లేని పక్షాన యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేయక తప్పదని యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం..ఈ మధ్యకాలంలో గత నెల నుండి రాజకీయ పార్టీ నాయకులు సింగరేణి భరోసా యాత్ర పేరుతో కార్మికులను మోసం చేయనీకి మళ్లీ రాబోయే ఎన్నికల్లో కార్మిక ఓట్లను దండుకోనికి బరసో యాత్ర పేరుతో వస్తున్నారని వీరికి చిత్తశుద్ధి ఉంటే కార్మిక మౌలిక స్వస్థతలైనటువంటి న్యాయమైన డిమాండ్లను రాజకీయ జోక్యం లేకుండా గతంలో పరిశీలన ఉన్నటువంటి సింగరేణి నూతన బొగ్గు బావులను సింగరేణికి కేటాయించాలని యాక్షన్ లేకుండా శ్రావణపల్లి, ఇల్లందు , బెల్లంపల్లి ఏరియాలో ఎక్స్ప్లోరేషన్ చేసినటువంటి గనులను సింగరేణికి ఇవ్వాలని. సీతారామయ్య డిమాండ్ చేశారు. తాడిచర్ల 2 గని గతంలో 2013 ఎఐటియుసి యూనియన్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి అనేక ఉద్యమాలు చేసినప్పటికీ కాలయాపన చేసి ఇప్పుడు సాంక్షన్ చేయడం సంతోషం అయినప్పటికీ కూడా మిగతా ఓపెన్ కాస్టకు కూడా పర్మిషన్ ఇవ్వాలని సీతారామయ్య అన్నారు.. ఈ మధ్యకాలంలో కవిత టిఆర్ఎస్ పేరుతో బాయ్ బాట పట్టి ఎచ్ ఎం ఎస్ యూనియన్ తో అంటగాగి ఏఐటీయూసీ యూనియన్ విమర్శించడం విడ్డూరంగా ఉంది. గత పది




సంవత్సరాల కాలం ప్రభుత్వంలో ఉండి యూనియన్ గౌరవాధ్యక్షురాలు గా ఉండి సింగరేణి కి ఏమి ఒరగబెట్టినవని సింగరేణి ప్రాంతంలో తిరుగుతున్నావు అనేక కుంభకోణాల్లో ఇరుక్కొని వేల కోట్లు సంపాదించి మళ్లీ సింగరేణి కార్మికులను మోసం చేయనికి వస్తున్నారు కార్మిక వర్గం వీరు పట్ల అప్రమత్తంగా ఉండాలి. అదేవిధంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు పరచకుండా గత ప్రభుత్వం మాదిరిగానే రాజకీయ జోక్యంతోటి సింగరేణి కార్మికులను మోసం చేస్తున్నారు తక్షణమే పెర్క్స్ పై ఇన్కంటాక్స్ కోల్ ఇండియా మాదిరిగా అమలుచేయాలి సింగరేణికి బకాయి ఉన్నటువంటి 54 వేలకోట్లు సింగరేణికి ఇవ్వాలి, సొంతింటి కల సహకారం చేయాలి, మితిమీరిన రాజకీయ జోక్యం సింగరేణిలో ఉండరాదు.. అదేవిధంగా సింగరేణి పర్యటనలో ఉన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు కిషన్ రెడ్డి 12 వ వేజ్ బోర్డు ఎలాంటి ఆంక్షలు లేకుండా కమిటీని వేసి వెజ్ బోర్డు కు సహకరించాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి లు శైలేంద్ర సత్యనారాయణ,దాగం మల్లేష్, సెంట్రల్ సెక్రటరీ ఎండీ అక్బర్ అలీ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్.జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సివి రమణ. పిట్ కార్యదర్శిలు గాండ్ల సంపత్, కల్వల శ్రీను, ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

# 14,814మంది ప్రభుత్వ టీచర్లు టెట్ తప్పారు

**10% మార్కులూ సాధించనివారు దాదాపు 500మంది**

**మన దునియా,హైదరాబాద్:జులై 14**

హైదరాబాద్:గత జూన్లో నిర్వహిం చిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు వెలువడ్డాయి. పాఠ శాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ సోమవారం తన కార్యాల యంలో నిర్వహించిన సమావేశంలో ఫలితాలు విడుదల చేశారు. గతేడాది చివర్లో నిర్వహించిన టెట్తో పోలిస్తే ఈసారి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో ఇందులో ఫెయిల్ అయ్యారు. గతంలో 50 శాతం ఉత్తీర్ణత నమోదవ్వగా.. ఈసారి కేవలం 37 శాతం మంది ప్రభుత్వ ఉపాధ్యాయులే ఉత్తీర్ణత సాధించారు. ఈసారి మొత్తం 1,15,028 మంది ఈ పరీక్షకు హాజరవగా వీరిలో 23,623 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, 91,405 మంది ఇతరులు న్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల్లో 8,809 మంది(37.29%) ఉత్తీర్ణు లవగా 14,814 మంది ఫెయిలయ్యారు. ఇతరుల్లో 41,735(45.66%) ? 49,670 ? అర్హత సాధించలేదు. పేపర్-1 150, పేపర్-2 150 కలిపి మొత్తం 300 మార్కుల ప్రశ్నాపత్రంలో ఓసీలకు 60 శాతం, బీసీలకు 50, ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం అర్హత మార్కులుగా నిర్ణయించారు. పరీక్ష తప్పిన ఇన్సర్వీస్ ఉపాధ్యాయుల్లో 500 మందికి పైగా 10 శాతం మార్కులూ సాధించలేదని తెలిసింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు సాధించిన కనిష్ఠ మార్కుల వివరాలు కోరగా.. బహిర్గతం చేసేందుకు అధికారులు నిరాకరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులు 2028 ఆగస్టులోపు టెట్ పరీక్షలో అర్హత సాధించాలి. లేనిపక్షంలో ఉద్యోగాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ మంది టెట్ రాస్తున్నారు. వీరి కోసం ఏడాదిలో జరిగే రెండు టెట్లకు అదనంగా మరో రెండుసార్లు టెట్ నిర్వహించాలని ఇటీవలే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం




తెలిసిందే. దీనిపై పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ.. ఇన్సర్వీస్ ఉపాధ్యాయు లకు సహాయం చేయాలన్న ఉద్దేశంతో అదనంగా మరో రెండు సార్లు టెట్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసమే ప్రత్యేకంగా ఈ నెల 21న టెట్ తేదీలను ప్రకటించనున్నా మని తెలిపారు.


ప్రభుత్వ బడుల మూసివేత ఉండదు : నవీన్ నికోలస్

ప్రభుత్వ పాఠశాలల మూసివేతపై అసత్య ప్రచారం జరుగుతోందని, బడుల మూసివేత ఉండదని పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. టెట్ ఫలితాల విడుదల సందర్భంగా సోమ వారం తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. . అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదు పాయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు.

# మూడు వారాల్లో వరంగల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు!

**మన దునియా,హైదరాబాద్:జులై 14**

తెలంగాణలో విమాన యాన రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్య లు వేగవంతం చేసిం ది. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడి, ని కలిసి వరంగల్, మామునూరు. ఆదిలాబాద్, విమానా శ్రయాల అభివృద్ధి.. భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడు తూ... వరంగల్, అదిలాబాద్, ఎయిర్ పోర్టులకు సహకారం అందిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. 2008 జూన్ 2 నాటికి మమూనూరు, ఆదిలాబాద్,ఎయిర్ పోర్టు పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావడమే లక్ష్యం అని చెప్పారు. మరో 2, 3 వారాల్లో నిర్మాణ పనులు ప్రారం భించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్, అదిలాబాద్, ఎయిర్పోర్టులను పూర్తి చేసి ప్రారంభిం చాలని సీఎం రేవంత్ రెడ్డి, లక్ష్యంగా పెట్టు కున్నారని.. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోం దని చెప్పారు.



## బిక్కోజి నాయక్ తండాలో సిత్లా యాడి పండగ అంగరంగ వైభవంగా జరుపుకున్న గోర్ బంజారాలు

**సంగెం మన దునియా జులై 14**



వరంగల్ జిల్లా సంగేమ్ మండల్ బిక్కోజి నాయక్ తండాలో ఈరోజు అధ్యక్షతన నిర్వహించిన, గ్రామ సర్పంచ్.....పూజారి సపవట్ వెంకటేశ్వర్లురాష్ట్రీయ గోర్ సేన సపవత్ మహేందర్ నాయక్, మాట్లాడుతూ ,,, గోర్ బంజారాల సాంప్రదాయ పండుగ శీతల పండుగను జులై 14న పెద్దపూసల కార్తి ద్వితీయ మంగళవారం రోజున ఘనంగా జరుపుకున్నారని అన్నారు, జాతి ఐక్యతను చాటాలని అన్నారు. ప్రాచీన కాలం నుండి పశుసంపద బాగుండాలని పంటలు బాగా పండాలి, వర్షాలు సమృద్ధిగా కురవాలని గోర్ బంజారాలు సాంప్రదాయంగా జరుపుకుంటామని అన్నారు.నిర్వహించే మొదటి పండుగ సీత్ల పండుగ అని, ఈ పండుగను ప్రభుత్వం గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని, అలాగే ప్రజాప్రతినిధులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పండుగకు ప్రత్యేక గుర్తింపు తేవాలని అన్నారు. ప్రతి తండాలో సాంప్రదాయపదంగా ఘనంగా పండుగ నిర్వహించాలని స్థానిక తండా సర్పంచులు, తండా నాయకులు పండుగ గొప్పతనాన్ని అందరికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరన్న మాజీ సొసైటీ డైరెక్టర్ కిషన్ నాయక్, బానోతు వంశీ రాజ్,బోడ రవీందర్ నాయక్, బాలు నాయక్, లకపత్ నాయక్, భూక్యా రాజు

## పెద్దపల్లి జిల్లాలో ఏసీబీ కి చిక్కిన మరో అవినీతి చేప!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:జులై 14**





పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సంచలన దాడి చేశారు. పెద్దపల్లి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్ లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు మంగళ వారం మెరుపు దాడు లుచేసిరెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మున్సిపల్ పరిధిలో జరిగిన పనుల బిల్లును విడుదల చేయడానికి కాంట్రాక్టర్ బత్తుల శ్రీను నుండి 2 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి డబ్బులు తీసుకుంటు న్న సమయంలోనే ఏసీబీ అధికారులు ఆయనను పట్టు కున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ మహేం దర్ రెడ్డి,తో పాటు ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ముందు గా మున్సిపల్ ఏఈ సతీష్ ను ఆయన ఇంటి వద్ద పట్టుకున్న అధికారులు, అనంత రం విచారణ కోసం మున్సిపల్ కార్యాల యానికి తీసుకెళ్లారు. అక్కడ రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు. ఈ ఘటనతో పెద్దపల్లి మున్సిపల్ కార్యాల యంలో కలకలం రేగింది. అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.

## ఆదాయానికి మించి అక్రమాస్తులు..

**హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ ఇంట్లో ఏసీబీ రైడ్స్**

**మన దునియా,హైదరాబాద్,జులై 14**




నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం రేగింది. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ ఇల్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈరోజు(మంగళవారం) ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయిన నేపథ్యంలో ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. అక్రమంగా ఆస్తులను కూడబెట్టినట్టు చీఫ్ ఇంజినీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలకు దిగారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రవీందర్ నివాసంలో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆస్తుల పత్రాలతోపాటు, వివిధ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను అధికారులు గుర్తించారు. రవీందర్ నివాసంలో బ్యాంకు లాకర్లను గుర్తించినట్లు సమాచారం. ఈరోజు సాయంత్రం వరకు సోదాలు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది..

## దుబ్బాక లో పులి కళేబారాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ఇందల్వాయి అటవి రేంజ్ పరిధిలోని దుబ్బాక గ్రామంలో పులి కళేబరాన్ని ఇందల్వాయి అటవి రేంజ్ అధికారి రవి మోహన్ బటర్ ఆధ్వర్యంలో ఆటవిశాఖ అధికారులు వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్నటువంటి బావిలో మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అదే గ్రామానికి చెందిన అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ జరుగుతున్నట్లు సమాచారం. దీంతో పాటు నిధుల వద్ద పులి గోర్లు, దంతాలు స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లాలో పులులు సంచరిస్తున్న ప్రాంతాలను వేటగాళ్లు వలపన్నీ మాటు వేస్తూ పులి చర్మం తో పాటు గోర్లు, దంతాలకు డిమాండ్ నేపథ్యంలో వాటిని హతమార్చి వేటగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారని తెలిసింది. ఈ మేరకు పోలీసులు అటవిశాఖ అధికారులు కేసులు నమోదు చేసుకొని వేటగాళ్లపై ఉక్కు పాదం మోపుతున్నారని తెలుస్తుంది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## పహల్గామ్ ఉగ్రదాడి కేసు.. ఎల్ఈటీ చీఫ్ హఫీద్ సయీద్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్..

**మన దునియా,జమ్మూకశ్మీర్,జులై 14**




పహల్గామ్ ఉగ్రదాడి కేసులో లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌పై స్పెషల్ ఎన్ఐఏ కోర్టు నాన్–బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జులై 8వ తేదీన కోర్టు హాఫీజ్ సయీద్‌పై నాన్–బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పహల్గాం దాడిపై విచారణ జరుపుతున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) జులై 6వ తేదీన ఈ కేసుకు సంబంధించి స్పెషల్ ఎన్ఐఏ కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది.పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ ఎల్ఈటీ అధినేత హాఫీజ్ సయీద్‌పై పలు అభియోగాలతో ఈ అనుబంధ చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. సయీద్‌పై ఉపా చట్టంతో పాటు భారతీయ న్యాయసంహితలోని పలు సెక్షన్ల కింద ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. జులై 8వ తేదీన ఎన్ఐఏ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కోర్టు పరిశీలించింది. ప్రాథమికంగా నిందితుడిపై మోపిన అభియోగాలకు తగిన ఆధారాలు ఉన్నాయని భావించి, కేసును విచారణకు స్వీకరించింది. నిందితుడిపై నాన్–బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది.

ట్రయల్ ఇన్ అబ్సెన్షియా..

పాకిస్థాన్‌లో ఉన్న సయీద్ ఇండియాకు రాకపోయినప్పటికీ విచారణ కొనసాగనుంది. 2024లో అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టం 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) – 2023'లోని సెక్షన్ 356 ప్రకారం.. నిందితుడు అందుబాటులో లేకపోయినా అతనిపై విచారణ జరిపి శిక్ష వేయవచ్చు. దీన్నే 'ట్రయల్ ఇన్ అబ్సెన్షియా' అంటారు..

## సింగరేణి పరిరక్షణే లక్ష్యంగా టిబిజికేఎస్ వినతి పత్రం అందజేత

**మన దునియా, జులై 14,మంచిర్యాల జిల్లా**



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సింగరేణి భరోసా యాత్రలో భాగంగా క్యాతన్ పల్లి ఎం ఎన్ ఆర్ గార్డెన్ కి వచ్చిన సందర్భంగా (టి బి జి కే ఎస్) యూనియన్ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో, కేంద్ర బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, శ్రావణ్‌పల్లి ఓపెన్ కాస్ట్ (ఓ సి) మరియు కే కే –6 అండర్ గ్రౌండ్ (యూ జి) గనులను ఎలాంటి వేలం ప్రక్రియ లేకుండా నేరుగా సింగరేణి సంస్థకే కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.సింగరేణి సంస్థ బలోపేతం, కార్మికుల ఉద్యోగ భద్రత, తెలంగాణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా శ్రావణ్‌పల్లి ఓసి, కే కే –6 యూ జి గనులను సింగరేణికే కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఓ.రాజశేఖర్, సెంట్రల్ నాయకులు సి ఎచ్ వెంకట్ రమణ, దాసరపు శ్రీనివాస్, బాబు రావు,బెల్లం అశోక్, కోరబోయన లక్ష్మణ్, ఏరియా నాయకులు, ఫిట్ కార్యదర్శులు, కుడాల తిరుపతి, వీరా రెడ్డి, కొండల్ రావు, బైరి శంకర్,కరుకూరి తిరుపతి, వై శ్రీనివాస్,పని ప్రతాప్, డబ్బేటి సంతోష్, నాయకులు పాల్గొన్నారు.

## పల్లెల అభివృద్ధికి ప్రాధాన్యం

**పద్మశాలి కోఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీనివాస్**

**మన దునియా,చిన్నకోడూరు సిద్దిపేట:జులై 14**

పల్లెల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పద్మశాలి కోఆపరేటివ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అల్లీపూర్లో రూ. 20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గ్రామాలు అభివృద్దిలో కుంటుపడ్డాయన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.అనంతరం స్థానిక కస్తూర్బ బాలికల గాంధీ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణి చేసారు కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం. ఆర్టీఏ మెంబర్ డా. సూర్యవర్మ, ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ తప్పేట శంకర్, వైస్ చైర్మన్ కాటం కిషన్ నాయకులు సాకి ఆనంద్,ఆత్మకమిటీ మెంబెర్ ఉడుతా ప్రశాంత్,సర్పంచ్ కుంబాల మణెమ్మ, విఠలాపూర్ సర్పంచ్ ఎల్లం, ఉప సర్పంచ్ యాదవ రెడ్డి, అల్లీపూర్ ఉప సర్పంచ్ కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సందబోయిన పర్షరం, కార్యదర్శి పంతం శ్రీనివాస్,వార్డ్ మెంబెర్ సునీల్, తిరుపతి,కాంగ్రెస్ అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహంకాళి యాదగిరి,మార్కెట్ డైరెక్టర్ సింగిరాల లక్ష్మి, వంతడుపుల బాబు,మంద శ్రీకాంత్,నాయకులు అంతగిరి చంద్రశేఖర్, రాజేష్, చందు, జక్కుల నాగరాజు, కోర్రి శంకర్,కాల్వ జగన్, కప్పేరా శేఖర్ నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



# బద్రీనాథ్ ఆలయ విరాళాల అక్రమాల కేసులో తొలి అరెస్ట్

**మన దునియా,ఉత్తరాఖండ్:జులై 14**




బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అవినీతి జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాల కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ -- కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ చైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు (పీఏ), సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను తొలి అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లోని అతడి నివాసంలో చమోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం అతడిని బద్రీనాథ్‌కు తరలించారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి పోలీసు కస్టడీ కోరనున్నట్లు అధికారులు తెలిపారు.జులై 2వ తేదీన ఆలయ కానుకల లెక్కింపు సమయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనలో ప్రమోద్ నౌటియాల్ నగదు లెక్కింపు గది నుంచి తన వ్యక్తిగత కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు గుర్తించారు. ఈ కేసు విచారణలో రూ.500, రూ.100 నోట్ల కట్టలు, బంగారు, వెండి నాణేలు, శాలిగ్రామ శిలలను దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆలయ విరాళాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను, పద్ధతులను పూర్తిగా ఉల్లంఘించినట్లు దీఖుజ అంతర్గత నివేదికలో కూడా ప్రాథమికంగా పేర్కొంది.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే గర్వాల్ డివిజనల్ కమిషనర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, కేదార్‌నాథ్ ఆలయ నిధుల వినియోగంలోనూ అక్రమాలు వెలుగుచూశాయి. వీఐపీల వసతి, భోజనాల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో మాజీ మేనేజర్, ఇన్‌చార్జ్ అధికారి, మాజీ సీఈఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తన సస్పెన్షన్, ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ప్రమోద్ నౌటియాల్ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జులై 16వ తేదీన జరగనుంది..

## పెసా గ్రామసభ తీర్మానాన్ని అమలు చేయాలినిఅదనపు కలెక్టర్ మహేంద్ర జీని కలిసిన చింతూరు ఆదివాసి లు







**వేస్తా గ్రామసభ తీర్మానాన్ని అమలు చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం**

**మన దునియా, వాజేడు ,జులై 14**

రాష్ట్ర ప్రభుత్వం ఐదో షెడ్యూలు రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా అంగన్వాడి ఆయా టీచర్లు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందని ఆదివాసి నవనిర్మాణ సేన వాజేడు మండల అధ్యక్షులు మొడెం నాగరాజు ఆరోపించారు ఇటీవలే ప్రభుత్వం విడుదల చేసిన అంగనవాడి ఆయా టీచర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వల్ల షెడ్యూల్ చట్టాల ఉల్లంఘన జరిగిందన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో నైనా ఎస్సీలకు 15 జీతం ఓబీసీలకు 27 చేత రిజర్వేషన్ ఉందన్న దేశంలో ఎక్కడికి వెళ్లినా ఎస్టీలకు 6 శాతమే అని ఏజెన్సీలో ఒకప్పుడు 100% ఉండేది అన్నాడు ఆదివాసీల విద్యా ఉద్యోగ రిజర్వేషన్ విధానాలను ఓర్వలేని రాజకీయ పార్టీలు వలస గిరిజనేతలను కుట్రలు చేస్తున్నారని అన్నారు వాజేడు మండలంలోని చింతూరు గ్రామంలో అంగన్వాడీ ఆయ ఉద్యోగాలు గిరిజనేతరులకు కేటాయించడం వల్ల స్థానిక ఆదివాసీలకు అన్యాయం జరిగిందన్నారు అందుకే పేసాచట్టంద్వారా లభించిన స్వయం నిర్ణయ అధికారం స్వయంపాలన అధికారాలను సద్వినియోగం చేసుకొని గ్రామసభ ద్వారా ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించినట్లు నాగరాజు తెలిపారు గ్రామంలో పైసా గ్రామసభ పెట్టి ఎస్టీ మహిళలకు కేటాయించాలని ఆదివాసీల ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వివరించారు మంగళవారం ఆదివాసీలు గ్రామసభ తీర్మానాన్ని ములుగు అదనపు జిల్లా కలెక్టర్ మహేంద్ర జీని కలిసి




తీర్మానం అందజేశారు ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి తమ గ్రామంలో ఎస్టి మహిళలకు మాత్రమే కేటాయించేలా వనరులతో కూడిన నోటిఫికేషన్ ఇవ్వాలని వినతి పత్రంలో కోరినట్టు తెలిపారు ప్రభుత్వం పట్టించుకోకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలోని ఐదు షెడ్యూల్ పాలన నిర్లక్ష్యం చేసి జనరల్ పాలన కొనసాగించడం వల్ల ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగ ప్రకటనలు తక్షణమే ఉపసంహరించుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు

## గుమ్మడిదొడ్డి గ్రామంలో బాలవికాస్ కాఫీడ్

**స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంచినీటి కోసం హ్యాండ్ పంప్ వేసి ప్రారంభోత్సవం చేశారు**

**మన దునియా ,వాజేడు ,జులై 14**

వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో బాలవికాస్ మరియు కాఫిడ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గుమ్మడిదొడ్డి గ్రామంలో నూతన బోర్వెల్ ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమానికి బాలవికాస్ సంస్థ ప్రతినిధి ప్రశాంతి కాఫీడు సంస్థ డైరెక్టర్ కె లుర్దు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అలాగే గుమ్మడిదొడ్డి గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించి బోర్వెల్ ఏర్పాటు చేసిన బాలవికా సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి సహకరించిన కాఫీడ్ సంస్థ కూడా వారు అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కాంగ్రెస్ నాయకులువిక్రనత్ ప్రసాద్ బాబు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



# ఇల్లు లేని పేదోడి గుండె మండుతోంది..
# అధికారులు, పాలకులు వెంటనే కళ్ళు తెరవాలి.!

**పేదవాడి సొంతింటి కలపై అక్రమార్కుల నీడ.. తక్షణమే విచారణ జరిపి తీరాల్సిందే.!**

**సిరిసన్నగూడెంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల సమస్యలపై వెంటనే స్పందించాలి...**

**పాలకుర్తి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన: టీఆర్పీ జనగామ జిల్లా నాయకులు**

**మన దునియా,పాలకుర్తి:జులై 14**

పాలకుర్తి: మండల పరిధిలోని సిరిసన్నగూడెం గ్రామంలో పూర్తయిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లలోకి జరిగిన అనధికారిక ప్రవేశాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని టీఆర్పీ పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు పార్టీ జనగామ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు ఎమ్మార్వో గారికి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ ఇళ్లు పూర్తయి రెండేళ్లు గడుస్తున్నా, లబ్ధిదారులకు కేటాయించడంలో స్థానిక అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. అర్హులను ఎంపిక చేసి ఇళ్లను అప్పగించడంలో అధికారులు కాలయాపన చేయడం వల్లే ఈరోజు ఇలాంటి పరిస్థితులు తలెత్తాయని ధ్వజమెత్తారు. అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, వారి ఉదాసీనత వల్లే విసిగిపోయిన కొందరు గ్రామస్థులు మార్చి 25న అనధికారికంగా ఇళ్లలోకి ప్రవేశించాల్సి వచ్చిందని తెలిపారు.ఇదంతా అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా, వారు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ జాప్యం మరియు నిర్లక్ష్యం వల్ల నిజమైన నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గ్రామంలో శాంతిభద్రతల సమస్య ఏర్పడే ప్రమాదం ఉరని హెచ్చరించారు. సొంత ఇల్లు లేక అద్దెలు కట్టలేక పేదలు అల్లాడుతుంటే, నిర్మించిన ఇళ్లను పంపిణీ చేయకుండా తాత్సార్యం చేయడం అధికారుల బాధ్యతారాహిత్యమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సమస్యపై స్థానిక ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి గారు కూడా తక్షణమే స్పందించాలని కోరారు. ఇకనైనా అధికారులు, తక్షణమే



పారదర్శకమైన సర్వే నిర్వహించి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిజమైన అర్హులైన వారికే ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి నర్సింగారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దండు రాణి, జిల్లా నాయకులు అంజిత్ పాషా, పట్టణ అధ్యక్షులు పాషా, గ్రామ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై సీరియస్.. 283 వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

మైనర్ డ్రైవింగ్‌పై నిజామాబాద్ రవాణశాఖ సీరియస్‌గా వ్యవహరిస్తోంది. సుమారు 283 వాహనాల రిజిస్ట్రేషన్లను విడతల వారీగా రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అరేయ్ రావి.. రోడ్డుపైకి వెళ్లి ఆయిల్ ప్యాకెట్ తీసుకొని రారా.. బైక్ తీసుకుని వెళ్లు..' అంటూ ఓ తండ్రి తన పదో తరగతి చదివే కొడుకును బయటకు పంపించాడు.. ఓ షాప్? యజమాని తన వద్ద పనిచేస్తున్న మైనర్‌కు పని అప్పజెబుతూ.. బైక్ కీస్ చేతిలో పెట్టాడు. ఇలా జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌ను పెద్దలే ప్రోత్సహిస్తున్నారు. తద్వారా ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీనిపై రవాణాశాఖ కఠిన చర్యలు చేపడుతోంది.

**నిజామాబాద్ జిల్లాలో..**

జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై పోలీసులు, ఆర్టీఏ అధికారులు కఠినచర్యలు తీసుకుంటున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు సంబంధించిన బైక్?ల రిజిస్ట్రేషన్?ను ఏడాది పాటు రద్దు చేస్తున్నారు. అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపుతున్నారు.

**రాష్ట్రంలోనే రెండోస్థానం..**

మోటారు వాహనాల చట్టం, సుప్రీంకోర్టు నిబంధనలు పక్కాగా అమలు చేస్తున్న రవాణాశాఖ అధికారులు ఇటీవల దూకుడు పెంచారు. రాష్ట్రవ్యాప్తంగా మైనర్లు నడిపిన వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తూ వెళు_న్నారు. ఈ క్రమంలో హైదరాబాద్?లో అత్యధికంగా 3,523 వాహనాల రిజిస్ట్రేషన్?ను రద్దు చేశారు. రెండో స్థానంలో నిజామాబాద్? నిలవడం గమనార్హం. 2025 జూన్? నుంచి ఇప్పటివరకు జిల్లాలో 283 వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు చేశారు.

**మైనర్, డ్రైవింగ్ ప్రమాదాలకు కారణం**

కామారెడ్డి మండలం ఇల్చిపూర్ శివారులో గతనెల 16ఏళ్ల మైనర్ నడిపిన బైక్ ఎదురుగా వస్తున్న మరో బైక్?ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మైనర్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. నిజామాబాద్? జిల్లాలోనూ మైనర్? డ్రైవింగ్ ఘటనలు? విపరీతంగా పెరిగిపోయాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వివిధ పనుల నిమిత్తం ఇంట్లో నుంచి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా బైక్?లను వినియోగిస్తున్నారు. మితిమీరిన వేగంతో వెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. నగరంలోని ఆయా కాలనీల్లో నిత్యం ఏదోఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్? 199ఏ (2019 సవరణ) ప్రకారం ఒక మైనర్? వాహనాన్ని డ్రైవ్? చేస్తూ పట్టుబడితే ఆ వాహన యజమాని లేదా సంరక్షకుడిని నేరస్తుడిగా పరిగణిస్తారు. చట్ట ప్రకారం..వారే శిక్షార్హులవుతారు. జైలు శిక్ష సైతం విధించే అవకాశం ఉంటుంది.. అలాగే వాహనం రిజిస్ట్రేషన్?ను రద్దు చేస్తారు.

**వారి ముచ్చట తీర్చే మార్గం ఇదేనా..!**

చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు అడగగానే బైక్?లు కొనిస్తున్నారు. వారు మైనర్లని.. రోడ్లపైకి బైక్?లతో వెళ్తే ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసి కూడా ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తున్నారు. పిల్లలు అడిగిన తర్వాత కొనివ్వకపోతే ఏమవుతుందోననే నెపంతో వారికి బైక్?లు అప్పజెప్పేస్తున్నారు. కొన్ని ఏరియాల్లో అమ్మాయిలు సైతం బైక్?లపై వేగంగా వెళ్తూ కనిపిస్తున్నారు. బైక్? కొనివ్వమని వారు మారం చేస్తే సర్దిచెప్పి బాగా చదువుకున్నాక అన్ని ఇప్పిస్తామని చెప్పాల్సిన తల్లిదండ్రులే పిల్లలు ప్రమాదాలకు గురికావడానికి కారణమవుతున్నారు.

నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం

**దుర్గా ప్రమీల, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్**

మైనర్లు వాహనాలు నడిపిన కారణంగా గతేడాది జూన్? నుంచి ఇప్పటివరకు నిజామాబాద్? జిల్లా పరిధిలో 283 వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు చేశాం. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. మైనర్లు ఎక్కడైనా బైక్?లు, ఇతర వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే ముందుగా సంబంధిత వాహనాల రిజిస్ట్రేషన్?ను రద్దు చేస్తాం. వాహనాలు ఇచ్చిన యజమానులపై చర్యలు కూడా తప్పవు. మైనర్లు వాహనాలు నడపడం కారణంగా వారితో పాటు ఇతరుల ప్రాణాలకు సైతం ప్రమాదం పొంచిఉంది. కాబట్టి పెద్దలు పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు. రవాణాశాఖ ఆధ్వర్యంలో నిత్యం తనిఖీలు జరుగుతూనే ఉంటాయి. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

## గనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి జనసేన పార్టీ వినతి



**మన దునియా, జులై 13,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ప్రాంత అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా శ్రావణ్‌పల్లి ఓపెన్ కాస్ట్ (ఓ సి) గని మరియు కే కే –6 అండర్‌గ్రౌండ్ గనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి కి జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మందమర్రి ప్రాంత ప్రజల జీవనాధారం ప్రధానంగా సింగరేణి గనులపైనే ఆధారపడి ఉందని తెలిపారు. శ్రావణ్‌పల్లి ఓపెన్ కాస్ట్ మరియు కే కే –6 అండర్‌గ్రౌండ్ గనులు ప్రారంభమైతే వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు.అలాగే ఈ గనుల ప్రారంభం వల్ల వ్యాపార, రవాణా, నిర్మాణ తదితర అనుబంధ రంగాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పెండింగ్‌లో ఉన్న అనుమతులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేసి గనులను త్వరితగతిన ప్రారంభించాలని కోరారు.ఈ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జనసేన నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర యువజన విభాగం అడాక్ కమిటీ సభ్యులు మాయ రమేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుల ఆవుల సాగర్, మంచిర్యాల జిల్లా వీర మహిళ పిట్టల సంధ్య గారు,యువ నాయకుడు పానాటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్షయ రొగి వ్యయ సర్వే విజయవంతంగా నిర్వహించారు



**మన దునియా, వాజేడు, జులై 14**

జాతీయ క్షయరోగి వ్యాయ సర్వే (నేషనల్ టిబి పేషంట్ కాస్ట్ సర్వే) ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరులు పరిధిలోని పెదగంగారం సబ్ సెంటర్ కృష్ణాపురం గ్రామంలో సర్వే విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సర్వే ను డాక్టర్ బిఎస్సి డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ ఎన్ టి పి తెలంగాణ పర్యవేక్షణలో నిర్వహించారు (డబ్ల్యూహెచ్ఓ) మార్గదర్శకాల ప్రకారం క్షయ వ్యాధి చికిత్స సమయంలో రోగులు మరియు వారి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారానికి సంబంధించిన వివరాలను సేకరించారు ఇందులో రోగుల ప్రత్యక్ష వైద్య ఖర్చులు ప్రయాణవేలు పోషకా,ఆహార సయం అలాగే ఉపాధి కోల్పోవడం వల్ల కలిగే ఆదాయ నష్టం వంటి అంశాలను నమోదు చేశారు ఈ సందర్భంగా డాక్టర్ బేస్సీ మాట్లాడుతూ జాతీయ ద్వారా సేకరించే సమాచారం భవిష్యత్తులో క్షయరోగులకు మెరుగైన సామాజిక రక్షణ పోషకార సహాయం మరియు ఆర్థిక సహాయ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఉపయోగపడుతుందని తెలిపారు ఈ సర్వేకు సహకరించిన కృష్ణాపురం గ్రామ ప్రజలకు శ్రేయ రోగులకు వారి కుటుంబ సభ్యులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు తరపున కృతజ్ఞతలు తెలిపారు పూర్తిగా నయం అయ్యే వ్యాధి కాబట్టి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకొని పూర్తి చికిత్స తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ ఎస్టిఎస్ వెంకటేశ్వరరావు హెచ్ఎ తిరుపతి ,శ్రీను ,ఫార్మసీ, ఆఫీసర్ సతీష్, పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?

కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి




మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శు భ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఐక్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. 1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది. 2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. 3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number



# ఎట్టకేలకు గెలుపు బాట పట్టిన టీమిండియా.. తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై ఘన విజయం!

**తొలి వన్డేలో ఇంగ్లండ్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ విజయం**

**ఓటముల పరంపరకు ముగింపు పలికిన టీమిండియా**

**శుభ్‌మన్ గిల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ హాఫ్ సెంచరీలు**

**ఆల్ రౌండర్ అక్షర్ పటేల్‌కు నాలుగు వికెట్లు, అజేయ అర్ధశతకం**

**మూడు వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన భారత్**



ఇటీవల ఐర్లాండ్‌తో టీ20ల్లో ఓటమి, ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లో 0-4 తేడాతో వైట్‌వాష్ ఎదుర్కొని తీవ్ర విమర్శలు మూటగట్టుకున్న టీమిండియా ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. ఇంగ్లండ్‌తో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌లు అద్భుత ప్రదర్శనతో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది.259 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (80 రిటైర్డ్ హర్ట్) అద్భుత అర్ధశతకంతో శుభారంభం అందించాడు. అయితే, రోహిత్ శర్మ (11), విరాట్ కోహ్లీ (5) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో జట్టుపై ఒత్తిడి పెరిగింది. శ్రేయస్ అయ్యర్ (35)తో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. కానీ కీలక సమయంలో గిల్ గాయంతో మైదానం వీడటం, ఆ తర్వాత అయ్యర్, కేఎల్ రాహుల్ (1) వెంటవెంటనే ఔటవడంతో భారత్ 160 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో అద్భుతంగా ఆడిన ఆల్‌రౌండర్లు వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్), అక్షర్ పటేల్ (57 నాటౌట్) అజేయమైన ఐదో వికెట్‌కు 102 పరుగులు జోడించి మరో 28 బంతులు మిగిలి ఉండగానే జట్టును విజయతీరాలకు చేర్చారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ 47.5 ఓవర్లలో 258 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్ల ధాటికి ఒక దశలో 80 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను జో రూట్ (76 నాటౌట్), లియామ్ డాసన్ (68) హాఫ్ సెంచరీలతో ఆదుకున్నారు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఇరుజట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ లో జులై 16న జరగనుంది.

# ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి వన్డే: సీనియర్లతో బరిలోకి భారత్.. టాస్ నెగ్గిన ఇంగ్లండ్

**భారత్‌తో తొలి వన్డేలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్**

**పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందన్న కెప్టెన్ హ్యారీ బ్రూక్**

**సీనియర్ల రాకతో జట్టుకు అదనపు బలం చేకూరిందన్న భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్**

**ఇంగ్లండ్ తరఫున వన్డే అరంగేట్రం చేసిన ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్**

**200వ వన్డే ఆడుతున్న ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్**

భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్‌కు తెరలేచింది. ఎడ్జ్‌బాస్టన్ స్టేడియం వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. టాస్ గెలిచిన అనంతరం ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. పిచ్ పరిస్థితులను అంచనా వేసి బ్యాటింగ్ ఎంచుకున్నట్లు తెలిపాడు. “పిచ్ ఆరంభంలో బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంది. మ్యాచ్ సాగేకొద్దీ స్పిన్నర్లకు సహకరించే అవకాశం ఉంది. అందుకే ముందుగా బ్యాటింగ్ చేసి భారీ స్కోరు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం” అని వివరించాడు. టీ20 సిరీస్‌లో అనుసరించిన దూకుడైన వ్యూహంతోనే ఈ సిరీస్‌ను కూడా ఆడతామని స్పష్టం చేశాడు. గత కొంతకాలంగా వన్డే ఫార్మాట్‌లో తమ ప్రదర్శన నిలకడగా లేనప్పటికీ, ఈ సిరీస్‌తో దానిని అధిగమించి స్థిరమైన విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇద్దరు స్పిన్నర్లు, ముగ్గురు సీమర్లతో సమతూకమైన బౌలింగ్ విభాగంతో బరిలోకి దిగుతున్నట్లు బ్రూక్ పేర్కొన్నాడు.ఈ మ్యాచ్ ఇంగ్లండ్ జట్టుకు పలు మైలురాళ్లను అందించింది. వికెట్ కీపర్-బ్యాటర్ జోస్ బట్లర్ తన 200వ వన్డే ఆడుతున్నాడు. ఇయాన్ మోర్గాన్ (225 వన్డేలు) తర్వాత ఇంగ్లండ్ తరఫున ఈ ఘనత సాధించిన రెండో ఆటగాడిగా అతను నిలిచాడు. అదేవిధంగా, యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ఈ మ్యాచ్ ద్వారా వన్డే ఫార్మాట్‌లో అరంగేట్రం చేయగా, స్పిన్నర్ లియామ్ డాసన్ తన 50వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నాడు.భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తాము టాస్ గెలిచి ఉంటే ఫీల్డింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. “ఇక్కడి వాతావరణం, పిచ్ పరిస్థితులు భారత్‌లో కంటే దక్షిణాఫ్రికాలో ఉన్నట్లుగా అనిపిస్తున్నాయి. అందుకే మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం” అని అన్నాడు. ఈ సిరీస్ ద్వారా తక్కువ వన్డే అనుభవం ఉన్న ఆటగాళ్లకు అవకాశాలు కల్పించాలనేది తమ ఉద్దేశమని తెలిపాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా వంటి సీనియర్ ఆటగాళ్లు జట్టులోకి తిరిగి రావడం ఎంతో సానుకూలాంశమని, వారి అనుభవం జట్టుకు ఎంతగానో ఉపయోగపడుతుందని గిల్ ధీమా వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్‌లో తనకు మంచి రికార్డు ఉందని, టెస్టు సిరీస్‌లో కనబరిచిన ఫామ్‌ను వన్డేల్లోనూ కొనసాగిస్తానని ఆశాభావం వ్యక్తం చేశాడు. నలుగురు సీమర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతున్నట్లు గిల్ వెల్లడించాడు.

జట్ల వివరాలు:

భారత్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, అక్షర్ పటేల్, గుర్నూర్ బ్రార్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ.

ఇంగ్లండ్: జాకబ్ బెథెల్, బెన్ డకెట్, జో రూట్, హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), శామ్ కరన్, విల్ జాక్స్, జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్, జోష్ టంగ్, అదిల్ రషీద్.



# ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ తర్వాత టీమిండియా కోచ్‌ల్లో ఒకరు రాజీనామా?




భారత క్రికెట్ జట్టు సహాయ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగిసిన తర్వాత బాధ్యతల నుంచి తప్పుకోవాలనే తన నిర్ణయాన్ని ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్లు క్రిక్‌బజ్ కథనం వెల్లడించింది. బీసీసీఐతో పాటు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అంగీకరిస్తే, ఇంగ్లండ్‌తో చివరి వన్డే అతడికి భారత జట్టుతో ఆఖరు మ్యాచ్ కానుంది.టెన్ డస్కాటే నిర్ణయానికి అసంతృప్తి కారణం కాదని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. వ్యక్తిగత కారణాలతో పాటు కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. లండన్‌లో నివసిస్తున్న తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడంతో పాటు తక్కువ ప్రయాణాలు ఉండే బాధ్యతలను స్వీకరించాలని అతడు భావిస్తున్నట్లు వెల్లడించింది.రెండేళ్ల క్రితం భారత జట్టు సహాయ కోచ్‌గా టెన్ డస్కాటే బాధ్యతలు చేపట్టాడు. అతడి తొలి ఒప్పందం కూడా ఇటీవలే ముగిసినట్లు సమాచారం. గౌతమ్ గంభీర్ సిఫార్సుతోనే అతడు కోచింగ్ బృందంలో చేరగా, రాజీనామాను ఆమోదించాలా వద్దా అనే విషయంలో గంభీర్‌కు కూడా అభిప్రాయం చెప్పే అవకాశం ఉందని కథనం పేర్కొంది. అయితే అతడి రాజీనామాను అడ్డుకునే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలిపింది.మరోవైపు, భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌ల్లో గంభీర్‌కు పూర్తి స్థాయి జట్టు అందుబాటులో లేదన్నాడు. హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం ప్రభావం చూపిందని చెప్పాడు. రెండు సిరీస్‌ల్లో ఓడిపోయినంత మాత్రాన గంభీర్‌ను విమర్శించడం తొందరపాటు అవుతుందని వ్యాఖ్యానించాడు.

# ఎడ్జ్‌బాస్టన్ లో భారత బౌలర్ల జోరు.. 258 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బౌలర్లు సత్తా చాటారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆతిథ్య ఇంగ్లండ్ జట్టును 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, మాజీ కెప్టెన్ జో రూట్ (76 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా లియామ్ డాసన్ (68) అర్ధశతకంతో రాణించాడు. దీంతో టీమిండియా ముందు 259 పరుగుల లక్ష్యం నిలిచింది.ఇన్నింగ్స్ ఆరంభంలో ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్ (43), జాకబ్ బెథెల్ (14) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అయితే, ఈ దశలో భారత బౌలర్లు పుంజుకున్నారు. కేవలం 19 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ 4 కీలక వికెట్లు కోల్పోయి 80/5 స్కోరుతో కష్టాల్లో పడింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (1), జోస్ బట్లర్ (5), సామ్ కరన్ (0) సింగిల్ డిజిట్‌కే పరిమితమై పెవిలియన్‌కు క్యూ కట్టారు.ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులో నిలిచిన జో రూట్, లియామ్ డాసన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 121 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అక్షర్ పటేల్ విడదీశాడు. డాసన్ ఔటయ్యాక, ఇంగ్లండ్ ఇన్నింగ్స్ మళ్లీ తడబడింది. చివర్లో జోఫ్రా ఆర్చర్ (12) వేగంగా ఆడినా, అక్షర్ తన స్పిన్‌తో టెయిలెండర్లను చుట్టేశాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేయగా, ప్రసిద్ధ్ కృష్ణ, అరంగేట్ర బౌలర్ గుర్నూర్ బ్రార్ చెరో 2 వికెట్లు తీశారు. జస్ప్రీత్ బుమ్రా, శివమ్ దూబేలకు తలో వికెట్ దక్కింది. బుమ్రా తన 9 ఓవర్లలో కేవలం 31 పరుగులే ఇచ్చి ఇంగ్లండ్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. కీలకమైన కెప్టెన్ హ్యారీ బ్రూక్ వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు.



మన దునియా
RNI Number TTI TTI /2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

## చెన్నైలో కొత్త ఇంట్లోకి శ్రుతి.. గృహప్రవేశానికి దూరంగా కమల్ హాసన్



ప్రముఖ నటి శ్రుతి హాసన్ తన జీవితంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. చెన్నైలో కొనుగోలు చేసిన కొత్త ఇంట్లోకి ఆమె అడుగుపెట్టారు. నిన్న తన నూతన గృహంలో సంప్రదాయబద్ధంగా గృహప్రవేశ పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకోవడంతో అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రుతి హాసన్ చాలా నిరాడంబరంగా, సంప్రదాయ దుస్తుల్లో కనిపించారు. తక్కువ ఆభరణాలు ధరించి పూజలో కూర్చున్న ఫొటోలతో పాటు ఈ సందర్భంగా సిద్ధం చేసిన పిండివంటలు, కొత్త ఇంటి తాళాలను కూడా ఆమె షేర్ చేశారు. చెన్నైలో ఆమె కొత్త ప్రయాణం ప్రారంభించడంపై అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేస్తున్నారు. గైర్హాజరైన కుటుంబ సభ్యులు అయితే, ఈ ముఖ్యమైన కార్యక్రమానికి శ్రుతి తండ్రి, ప్రముఖ నటుడు కమల్ హాసన్, సోదరి అక్షర హాసన్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులు హాజరుకాకపోవడం గమనార్హం. కేవలం కొద్దిమంది సన్నిహితులు, స్నేహితుల సమక్షంలోనే ఈ వేడుకను నిరాడంబరంగా పూర్తి చేశారు. వారి గైర్హాజరుకు గల కారణాలపై హాసన్ కుటుంబం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే, సోషల్ మీడియాలో దీనిపై పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొన్నేళ్లుగా ముంబై, చెన్నై మధ్య ప్రయాణాలు చేస్తూ గడిపిన శ్రుతి, ఇప్పుడు చెన్నైలో స్థిరపడటం ఆమె నగరంతో ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తోంది. గతంలో ముంబైలోని ఆమె ఇల్లు తన కళాత్మక అభిరుచులకు అద్దం పట్టేలా ఉండేది. ఇప్పుడు చెన్నైలోని కొత్త ఇంటిని కూడా తనదైన శైలిలో ఎలా తీర్చిదిద్దుకుంటారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే.. శ్రుతి హాసన్ ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉన్నారు. ఇటీవలే రామ్ చరణ్ నటించిన 'పెద్ది' చిత్రంలో ఓ ప్రత్యేక గీతంలో మెరిశారు. ప్రస్తుతం ఆమె విజయ్ సేతుపతితో కలిసి మిస్కిన్ దర్శకత్వంలో నటిస్తున్న 'ట్రైన్' సినిమాపై భారీ అంచనాలున్నాయి. వీటితో పాటు 'ఆకాశంలో ఒక తార' అనే మరో చిత్రం, పలు మ్యూజిక్ ప్రాజెక్టులతో ఆమె కెరీర్ పరంగా జోరు చూపిస్తున్నారు.

## ఘనంగా సమంత సీమంతం.. వైరల్ అవుతున్న వీడియోలు!

### నటి సమంతకు ఘనంగా సీమంతం వేడుక

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు

### భర్త రాజ్ నిడిమోరు, కుటుంబ సభ్యుల మధ్య జరిగిన వేడుక

### గత కొన్ని రోజులుగా బేబీ బంప్‌తో ఫొటోలు పంచుకుంటున్న సమంత

ప్రముఖ నటి సమంత నివాసంలో సందడి నెలకొంది. త్వరలో తల్లి కాబోతున్న ఆమెకు మంగళవారం కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా సీమంతం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. సమంత, ఆమె భర్త, ప్రముఖ ఫిల్మ్‌మేకర్ రాజ్ నిడిమోరు తమ తొలి సంతానం కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. 2025 చివరిలో కోయంబత్తూరులో వీరి వివాహం జరగ్గా, ఈ ఏడాది డిసెంబర్‌లో సమంత బిడ్డకు జన్మనివ్వనున్నట్లు సమాచారం. ఈ వేడుకలో సమంత ఎంతో ఉల్లాసంగా, ప్రకాశవంతంగా కనిపించారు. కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఈ వేడుకలో తన అత్తగారితో ఆమె పంచుకున్న భావోద్వేగపూరిత క్షణాలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. గత జూన్ నెలలో 'మా ఇంటి బంగారం' చిత్ర విజయోత్సవ వేడుకలో సమంత బేబీ బంప్‌తో కనిపించడంతో ఆమె గర్భవతి అనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అనంతరం చిత్ర దర్శకుడు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. అప్పటి నుంచి సమంత తన గర్భధారణకు సంబంధించిన విశేషాలను అప్పుడప్పుడు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఈ సీమంతం వేడుకపై సమంత దంపతులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ, సోషల్ మీడియా వేదికగా అభిమానులు, శ్రేయోభిలాషులు వారికి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.



# ఫిఫా వరల్డ్ కప్ పై అమితాబ్ బచ్చన్ ఆసక్తికర వ్యాఖ్యలు

### ఫుట్‌బాల్ వరల్డ్ కప్ ను పూర్తిగా ఫాలో అవుతున్న బిగ్ బీ

### కొన్ని మ్యాచ్ లలో రిఫరీల నిర్ణయాలు అన్యాయంగా ఉంటున్నాయని విమర్శ

చిన్న దేశాలు అద్భుత విజయాలు సాధించడం మజా ఇస్తోందని వ్యాఖ్య



ప్రస్తుతం జరుగున్న ఫిఫా వరల్డ్ కప్ 2026 మ్యాచ్‌లు ఫుట్‌బాల్ అభిమానులకు అసలైన పూనకాలు తెప్పిస్తున్నాయి. బాలీవుడ్ అగ్రకథానాయకుడు, శతాబ్దపు నటుడు అమితాబ్ బచ్చన్ కూడా ఈ మెగా టోర్నమెంట్‌ను పూర్తిగా ఫాలో అవుతున్నారు. అయితే, ఈ టోర్నీలో జరుగుతున్న కొన్ని పరిణామాలపై ఆయన కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తూ తన బ్లాగ్‌లో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. మ్యాచ్‌ల టైమింగ్స్ వల్ల తన రోజువారీ షెడ్యూల్ మొత్తం తలకిందులైందని, అయినా సరే నిద్ర చెడగొట్టుకుని మరీ లైవ్ చూస్తున్నానని బిగ్ బి పేర్కొన్నారు. అయితే కొన్ని మ్యాచ్‌లలో రిఫరీల నిర్ణయాలు ఏకపక్షంగా, అన్యాయంగా అనిపిస్తున్నాయంటూ పెదవి విరిచారు. ఇదే సమయంలో, ఎలాంటి అంచనాలు లేని చిన్న దేశాలు అద్భుత విజయాలు సాధించడం భలే మజా ఇస్తోందని, టైటిల్ ఫేవరెట్ అనుకున్న పెద్ద జట్లు అనూహ్యంగా కుప్పకూలడం చూసి షాకయ్యానని సరదాగా చెప్పుకొచ్చారు. మరోవైపు, ఈ ఫుట్‌బాల్ మహాసంగ్రామం చివరి ఘట్టానికి చేరుకుంది. నేడు స్పెయిన్, ఫ్రాన్స్ దేశాల మధ్య సెమీ ఫైనల్ పోరు జరగనుంది. రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఫ్రాన్స్ గెలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, 2010లో కప్ కొట్టిన స్పెయిన్ ని కూడా తక్కువ అంచనా వేయలేం.

## వంద మందిలో ఉన్నా ఒంటరినే.. అవిక గోర్ భావోద్వేగ పోస్ట్



'బాలికా వధు' (తెలుగులో చిన్నారి పెళ్లి కూతురు) సీరియల్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుని, పలు విజయవంతమైన తెలుగు చిత్రాల్లో నటించిన నటి అవిక గోర్.. ఒంటరితనంపై సోషల్ మీడియాలో ఓ భావోద్వేగ పోస్ట్ చేశారు. తన చుట్టూ ఎంతో మంది ఉన్నప్పటికీ తాను ఎదుర్కొంటున్న మానసిక ఒంటరితనం గురించి ఆమె పంచుకున్న మాటలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. "ఒంటరితనం అంటే ఎప్పుడూ ఒంటరిగా ఉండటం మాత్రమే కాదు. వంద మంది తెలిసినా, మనకు చోటెక్కడుందో తెలియకపోవడం కూడా ఒంటరితనమే" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. "ఇప్పటికే ఏర్పడిన స్నేహితుల బృందాల్లో చేరేందుకు ప్రయత్నించడం చాలా అలసటగా ఉంటుంది. కెరీర్‌కే నా జీవితాన్ని అంకితమిచ్చాను. కాలం గడిచేకొద్దీ బంధాలను నిలబెట్టుకోవడం ఎంత కష్టమో ఆలస్యంగా గ్రహించాను" అని ఆమె వివరించారు. "ఇప్పుడు మనం స్నేహం కోసం సిద్ధంగా ఉన్నా, అప్పటికే అందరూ వారి సొంత గ్రూపులు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో అందరూ తెలిసినా, ఎక్కడికీ చెందని వారిలా మిగిలిపోతాం. నన్ను చేర్చుకోవడానికి ఎవరూ సిద్ధంగా లేరు" అని అవిక తన ఆవేదనను వ్యక్తం చేశారు. కెరీర్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల వ్యక్తిగత సంబంధాలు ఎలా ప్రభావితమవుతాయో అవిక మాటలు స్పష్టం చేస్తున్నాయి. చాలా మంది అనుభవించే ఇలాంటి భావాలను ఆమె ధైర్యంగా పంచుకోవడం గమనార్హం. ప్రస్తుతం ఆమె చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com